


## హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

### ప్రథమ ఫలము

**మూలవాక్యము:-** 1కొరింథీ 15:20-23 ఇప్పుడైతే నిద్రించిన వారిలో ప్రథమ ఫలముగా....

ప్రథమ ఫలము అనగా చెట్టు నుండి వచ్చిన మొదటి పండు రాబడి ఒక చెట్టు వేయబడిన తరువాత అది ఎదిగి పూత పూసి, కాయలు కాసి పండ్లు రావటానికి చాల సమయం పడుతుంది. అలా వచ్చినప్పుడు అది ఎంతో సంతోషకరంగా ఉంటుంది.

అన్ని ఇచ్చిన దేవునికి ప్రథమ ఫలం సమర్పించడం ఆనందదాయకం, ఆశీర్వాదకరం, ప్రథమ ఫలము అనగా మన గృహలలోని మన తొలి సంతానం కూడా, ఆత్మ ఫలములోని మొదట భాగం ప్రేమ. అదే అందరికి పంచి ప్రేమస్వరూపియైన దేవుని పిల్లలమని ఋజువు చేయాలి.

**1. ప్రథమ ఫలము క్రీస్తు:**

1కొరింథీ 15:20-23 ఇప్పుడైతే నిద్రించిన వారిలో ప్రథమ ఫలముగా క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నాడు.మనుష్యుని ద్వారా మరణము వచ్చెను గనుక మనుష్యుని ద్వారానే మృతుల పునరుత్థానమును కలిగెను.ఆదామునందు అందరు ఏలాగు మృతి పొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు. ప్రతివాడును తన తన వరుసలోనే బ్రదికింపబడును; ప్రథమ ఫలము క్రీస్తు; తరువాత క్రీస్తు వచ్చినప్పుడు ఆయన వారు బ్రదికింపబడుదురు. ఆదాము మొదలుకొని క్రీస్తు వరకు చనిపోయిన వారందరు పాతాళము చేత పట్టబడియున్నారు. క్రీస్తు వచ్చి మార్గము, సత్యము, జీవమై వారినందరిని చెరను చెరగా పట్టుకొని పోయారు.

**4. దత్తపుత్రత్వము కొరకు:**

రోమా 8:23 అంతేకాదు, ఆత్మ యొక్క ప్రథమ ఫలముల నొందిన మనము కూడ దత్తపుత్రత్వము కొరకు, అనగా మన దేహము యొక్క విమోచనము కొరకు కనిపెట్టుచు మనలో మనము మూలుగుచున్నాము. ఇశ్రాయేలీయులు స్వంత ప్రజలు అన్యులమైన మనము దత్తాపుత్రులం. దత్తాపుత్రత్వములో పుట్టుకతో సంబంధం లేకుండా అసలు పుత్రునితో సమానంగా అన్ని హక్కులు స్వతంత్రించుకుంటాం.

**2. మనము - ప్రథమ ఫలము:**

యాకోబు 1:18 ఆయన తాను సృష్టించిన వాటిలో మనము ప్రథమ ఫలముగా ఉండునట్లు సత్యవాక్యము వలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను.

**3. పరిశుద్ధత:**

రోమా 11:16 ముద్దలో మొదటి పిడికెడు పరిశుద్ధమైనదైతే ముద్దంతయు పరిశుద్ధమే; వేరు పరిశుద్ధమైనదైతే కొమ్మలును పరిశుద్ధములే.

**5. అకయ ప్రాంతపు – ప్రథమ ఫలము – స్తెఫను కుటుంబము:-**

1 కొరింథీ 16:15 స్తెఫను ఇంటి వారు అకయ యొక్క ప్రథమ ఫలమైయున్నారనియు, వారు పరిశుద్ధులకు పరిచర్య చేయుటకు తమ్మును తాము అప్పగించుకొనియున్నారనియు మీకు తెలియును.

**6. ఆసియాలో – ప్రథమ ఫలము – ఎపైనెటు కుటుంబము:-**

రోమా 16:5 ఆసియాలో క్రీస్తుకు ప్రథమ ఫలమైయున్న నా ప్రియుడగు ఎపైనెటుకు వందనములు.

**7. దేవుని కొరకు, గొర్రెపిల్ల కొరకు – ప్రథమ ఫలము:**

ప్రక 14:4 వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కానివారును, స్త్రీ సాంగత్యము ఎరుగని వారునైయుండి, గొఱ్ఱెపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు; వీరు దేవుని కొరకును గొఱ్ఱెపిల్ల కొరకును ప్రథమ ఫలముగా ఉండుటకై మనుష్యులలో నుండి కొనబడినవారు.

మన రక్షకుడును, విమోచకుడునైన యేసు క్రీస్తు వారి నామమున మీకు నా వందనములు. ప్రథమము అనగా మొదటిది నీ, నా జీవితంలో ప్రతి మొదటి దానిని దేవునికి అర్పించాలి. నీ సంపాదనలో, సంతానములో శరీర సంబంధంగా మాత్రమే కాకుండా ఆత్మ సంబంధంగా ఆత్మ ఫలంలో మొదటి ప్రేమ. (గలతి 5:22) ను ఆయనకివ్వాలి.

కాబట్టి మన జీవితంలో ప్రతి విషయంలో మన యొక్క ప్రధమ ఫలాలను ఆయనివ్వడానికి ప్రభువు యొక్క కృప మీకు తోడైయుండును గాక. ఆమేన్.